జగన్ దిష్టిబొమ్మ దహనం

కోటగిరి, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలో ఏపీ మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మను బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి నాయకులు గంగాధర్‌దేశాయ్, మోహన్‌రావు, గజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. తిరుమలలో లడ్డూ తయారీలో కల్తీ నెయ్యికి కారణమైన జగన్‌ను శిక్షించాలని డిమాండ్ చేశారు.

సార్వజనిక్ దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు

కోటగిరి, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలో సార్వజనిక్ నవ రాత్రి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు గాండ్ల శ్రీనివాస్, వడ్ల శ్యామ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్షుడిగా కమ్మరి వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా ప్యాట్ల పెంటయ్య, బర్ల చిన్న మధు, క్యాషియర్‌గా వేముల నవీన్, వైస్ క్యాషియర్‌గా బాన్సువాడ హన్మాండ్లు, ప్రధానకార్యదర్శిగా మామిడి సాయి ప్రసాద్, కార్యదర్శిగా గాండ్ల సత్యంతో పాటు సభ్యులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'వర్గీకరణ వద్దు.. కలిసి ఉంటేనే ముద్దు'

- దళిత సంఘం నాయకుడికి సన్మానం

కోటగిరి, సెప్టెంబర్ 22 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో తన గళం వినిపించిన దళిత సంఘం సీనియర్ నాయకుడు బంగారు సాయిలును మండల కేంద్రంలో కోటగిరిలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూరం చిన్నసాయన్న ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. వర్గీకరణ వద్దు – కలిసి ఉండడమే ముద్దు నినాదంతో ఢిల్లీలో నిరసనలు తెలిపి, వర్గీకరణ ద్వారా కలిగే నష్టాలపై ప్రసగించినందుకు సన్మానించినట్లు తెలిపారు. దళిత నాయకులు రాములు, సైదయ్య, గంగారాం, గౌతమ్, భీంరావు, రాంచందర్, రమేశ్ పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లను పేదలకే ఇవ్వాలి

రుద్రూర్, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకే ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామ శాఖ మహాసభను ఆదివారం నిర్వహించారు. మూడేండ్లలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన వాటిపై సమీక్షించారు. భవిష్యత్ కార్యాచరణపై తీర్మానం చేసి, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నెల్లూరి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి భీమయ్య, గంగాధర్, సురేశ్, గంగారాం పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 22 : బీజేపీ అలవంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయకార్యదర్శి గంగాధర్ తెలిపారు. మండల కేంద్రంలో సంబంధిత పోస్టర్లను ఆదివారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను మార్చేందుకు యత్నిస్తున్నదని నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుప్రియ, శైలజ, మౌనిక, స్రవంతి, పద్మ పాల్గొన్నారు.

నేడు అంతర పాఠశాలల క్రీడలు ప్రారంభం

జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నట్లు పాఠశాల హెచ్ఎం, క్రీడల కన్వీనర్ లింగన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు ఈనెల 25 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు.

ఘనంగా ఊర పండగ

ఘన్‌పూర్‌లో నిర్వహించిన ఊరపండుగలో పాల్గొన్న గ్రామస్తులు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, సెప్టెంబర్ 22 : రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో ఆదివారం ఊర పండుగలను ఘనంగా నిర్వహించారు. పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ డప్పువాయిద్యాల నడుమ బోనాలను ఊరేగించారు. ఈ సందర్భంగా పోతరాజులు చేసిన విన్యాసాలు ఆకట్టున్నాయి. గ్రామదేవతలకు యాటలను బలి ఇచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు వనభోజనాలకు తరలివెళ్లారు. ప్రతి ఏడాది ఊరపండుగ నిర్వహిస్తామని ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు.

డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో, ఘన్‌పూర్‌లో వీడీసీల ఆధ్వర్యంలో ఊరపండుగను ఘనంగా నిర్వహించగా.. వివిధ కులసంఘాల పెద్దలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం ఊర పండుగను నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని ప్రజలు వనభోజనాలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో కట్టమైసమ్మ పండుగ..

జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కట్టమైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. వర్షాకాలంలో చెరువు నిండి అలుగు పారితే కట్టమైసమ్మ తల్లికి పండుగ చేయడం ఆనవాయితీగా వస్తున్నదని గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాల కిషన్, నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గంగారెడ్డి, సతీశ్, నట్టభోజన్న, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముప్ప గంగారెడ్డి

ముప్ప గంగారెడ్డి

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 21 : మోపాల్ మండలం ముదక్‌పల్లి గ్రామానికి చెందిన రైతు నాయకుడు ముప్ప గంగారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు వ్యవసాయ సహకార శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. వైస్ చైర్మన్‌గా జంగిటి రాంచందర్‌తోపాటు 18 మందితో పాలకవర్గాన్ని ఏర్పాటు చేసింది. సొసైటీ డైరెక్టర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించి, కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్న ముప్ప గంగారెడ్డికి తగిన గుర్తింపు లభించిందని పార్టీ శ్రేణులు హర్షిస్తున్నాయి. డైరెక్టర్లుగా రాజలింగం, యెన్న బాగారెడ్డి, దండ్ల రాజన్న, మెదావత్ మంగిత్యా, జి. గంగారెడ్డి, వంగ దేవకరుణ, పెంట ఇంద్రుడు, సైనేని వెంకటేశ్వరరావు, కౌడపు రఘువీర్, మహ్మద్‌పాషా, మహ్మద్ పాషా, జోగిని మల్లేశ్, అలిగటి నరేందర్‌తోపాటు ఇద్దరు ట్రేడర్లు, నలుగురు ఎక్స్‌అఫీషియో మెంబర్లకు పాలకవర్గంలో స్థానం కల్పించారు.

బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్‌చేయాలి

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 22 : జీవో నంబర్ 25ను అమలుచేయాలని పాఠశాల విద్యాసంచాలకుడు కలెక్టర్లను ఆదేశించడాన్ని ఖండిస్తున్నామని టీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కృపాలింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారానైనా బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయమని తెలిపారు. ఇటీవల జరిగిన ఎస్జీటీల బదిలీల్లో పాఠశాల విద్యాశాఖ నిబంధనలను కూడా అమలు చేయకపోవడం సరికాదని తెలిపారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి చొప్పున కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని నియమించి, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని కోరారు.

నిజాయితీ చాటుకున్న ఆర్ఎంపీ

బ్యాగును అప్పగిస్తున్న ఆనంద్

ధర్పల్లి, సెప్టెంబర్ 22 : మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ అంకం ఆనంద్ తనకు దొరికిన నగదుతోఉన్న బ్యాగ్‌ను పోలీసులకు అందించి నిజాయితీ చాటుకున్నారు. ఎస్సై జాడి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆనంద్ ఆదివారం ఉదయం వాకింగ్‌కు వెళ్తుండగా.. స్థానిక హెచ్‌పీ పెట్రోల్‌బంక్ దగ్గర ఓ బ్యాగ్ దొరికింది. అందులో రూ.6 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఆర్‌సీ పేపర్లు ఉన్నాయి. బ్యాగును పోలీస్‌స్టేషన్‌లో అందజేయగా.. బాధితుడు దమ్మన్నపేట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించి ఎస్సై అందజేశారు. నిజాయితీ చాటుకున్న డాక్టర్ ఆనంద్‌ను ఎస్సై అభినందించారు.

బాపూజీ వచనాలయం అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న భక్తవత్సలం నాయుడు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 22 : నగరంలోని బాపూజీ వచనాలయం అభివృద్ధికి కృషిచేస్తామని, అన్ని హంగులతో నూతన గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నట్లు బాపూజీ వచనాలయ అధ్యక్షుడు భక్తవత్సలం నాయుడు అన్నారు. బాపూజీ వచనాలయ ప్రాంగణంలో ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి, మాట్లాడారు. ఐదేండ్ల కమిటీ కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వివిధ భాషల్లో 32 వేల పుస్తకాలు అందుబాటులో ఉంచడంతోపాటు వైఫై సౌకర్యం కల్పించామని, పాఠకుల కోసం వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మద్దూరి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఆరెట్టి లక్ష్మీనారాయణ, లక్కంరెడ్డి, శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

షైన్ ఇండియా ఆధ్వర్యంలో గ్రాండ్‌టెస్ట్

గ్రాండ్ టెస్ట్ రాస్తున్న ఉద్యోగార్థులు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 22 : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో షైన్ ఇండియా ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి గ్రాండ్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. పరీక్షల్లో భయపడకుండా కచ్చితమైన సమాధానాలతో అధిక మార్కులు పొందాలని షైన్ ఇండియా గ్రూప్ –2 అకాడమీ ప్రతినిధి సయ్యద్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, ట్రస్ట్ నిర్వహణ డిప్యూటీ లైబ్రేరియన్ రాజ్‌రెడ్డి, బి. తారకం, అభిలాష్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీని బాక్సింగ్ క్రీడాకారిణి, డీఎస్పీ నిఖత్ జరీన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా నియామకానికి కృషిచేసిన షబ్బీర్‌అలీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

– కంఠేశ్వర్, సెప్టెంబర్ 22

అర్హులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

కంఠేశ్వర్, సెప్టెంబర్ 22 : అర్హులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో పేర్లు రాని వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ మకరంద్ సూచించారు. నగరంలోని పెద్దబజార్‌లో ఆదివారం నిర్వహించిన ఓటరుసర్వే ను పరిశీలించి, స్థానికులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

నేటి నుండి డీఎస్ స్మారక క్రీడాపోటీలు

కంఠేశ్వర్, సెప్టెంబర్ 22 : స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో డీఎస్ స్మారక క్రీడాపోటీలు నేడు (సోమవారం) ప్రారంభం కానున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో పోటీలు 5 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 15 పాఠశాలలు/కళాశాలల నుంచి సుమారు 4 వేలకు పైగా బాలబాలికలు పోటీల్లో పాల్గొంటారని, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహంతోపాటు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ గణాంక కార్యాలయ ఉద్యోగులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 22 : జాతీయ గణాంక కార్యాలయం, నేషనల్ శాంపిల్ సర్వే ఉపప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో స్వచ్ఛత హీ సేవా ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ చెరువు (మినీ ట్యాంక్‌బండ్) వద్ద శ్రమదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా 14 రోజుల పాటు నిర్వహించాల్సిన స్వచ్ఛతా విధులను వివరించారు. కార్యాలయ ఇన్‌చార్జి, స్వచ్ఛభారత్ నోడల్ ఆఫీసర్ దేశబోయిన భరత్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించడంతోపాటు పిల్లలకు ఇప్పటినుంచే శుభ్రత పాటించేలా చూడాలని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్‌కుమార్, నటరాజ్‌గౌడ్, నిరంజన్, నిరంకార్‌వర్మ, అనూజ్‌కుమార్, సర్వే సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

నేటి నుంచి వాటర్‌మెన్లకు శిక్షణ

కోటగిరి, సెప్టెంబర్ 22 : కోటగిరి మండల ప్రజాపరిషత్ సమావేశపు హాల్‌లో నేటి (సోమవారం) నుంచి ఈనెల 26 వరకు వాటర్‌మెన్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఏఈ ధన్‌రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్‌మెన్లు హాజరుకావాలని సూచించారు.

తైక్వాండో కలర్‌బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

కంఠేశ్వర్, సెప్టెంబర్ 22 : జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్‌లో తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య, ప్రధానకార్యదర్శి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్‌బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. 80 మంది క్రీడాకారులు పాల్గొన్ని బెల్ట్‌ను సాధించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒలింపిక్ చైర్మన్ లింగన్న హాజరయ్యారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకటరమణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌ను సాధించిన క్రీడాకారులు

ఇసుక డంపులు సీజ్

పొతంగల్, సెప్టెంబర్ 22 : మండలంలోని శేషాద్రి ఫారం నుంచి సుంకిని వెళ్లే దారిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను ఆదివారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. 10 ట్రిప్పుల ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తెలిపారు. పొతంగల్ నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ టిప్పర్‌ను అదుపులోకి తీసుకొని, సంబంధిత అధికారులకు సమాచారం అందించామని ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలరు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Dandla Kumar** S/o Dandla Marraaiah, Age 33 Yrs, Occ: Business, R/o H.No. 5-87, Madhapoor (V) Makloor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Dandla Rekha** W/o Dandla Kumar. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The Existing Open Place (Dismantled House) bearing G.P.No.5-84, vide Assessment No.947 **admeasuring area 193.33 Sq.Yds or 161.64 Sq. Mtrs** situated at Madhapur Village H/o Makloor Village, Mandal Makloor, District Nizamabad, within the limits of Gram Panchayat Madhapoor Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Dist.Regn Nizamabad. **Bounded as below: North:** G.P.Road, **South:** Open Plot of Ravi, **East:** House of D.Bhumesh, **West :** House of Narayana

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

మటన్ దుకాణాల తనిఖీ

షాపును తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

భీమ్‌గల్, సెప్టెంబర్ 22: మటన్ వ్యాపారులు నాణ్యత లేని మటన్ విక్రయిస్తే చర్యలు తప్పవని కమిషనర్ రామకృష్ణ హెచ్చరించారు. మటన్ షాపులను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యత లేని మాంసం విక్రయిస్తే జరిమానా విధించి షాపును సీజ్ చేస్తామని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దచెప్పారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

ఉత్సవ కమిటీ ప్రతినిధులతో నాయకులు

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 22: బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివమందిరంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలో ఆదివారం పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా రాజుల పవన్, కోశాధికారిగా నంద్యాల శ్యామ్‌తో పాటు మరికొంత మందితో కలిపి కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు గుమ్ముల శంకర్‌రెడ్డి, పూజారి లింగం, అంకు దామోదర్‌రెడ్డి, రుద్ర సత్యనారాయణ, గుమ్ముల అశోక్‌రెడ్డి, బీర్కూర్ శంకర్ (బుజ్జి), హరికాంత్ చారీ, సుధాకర్ చారీ, మున్సిపల్ కౌన్సిలర్లు కందుకాల శ్రీకాంత్‌గౌడ్, బెంజర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

దోషులను శిక్షించాలి

తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రసాదం లడ్డూలో కల్తీ సంఘటనలో సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని బోధన్ పట్టణ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

ముగిసిన అంతర్‌పాఠశాలల క్రీడలు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్22: మండలంలోని చేపూర్ గ్రామంలో ఉన్న క్షత్రియ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా ఎస్‌హెచ్‌వో రవి కుమార్ హాజరై క్రీడాకారులకు మహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా కృషి చేస్తే విజయం వరిస్తుందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి ఎదిగానన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారాం, క్షత్రియ కళాశాల యాజమన్యం, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో రవి కుమార్

29న ఊర పండుగ

నవీపేట, సెప్టెంబర్ 22: నవీపేట గ్రామ ఊర పండుగ నిర్వహణకు గ్రామ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆదివారం మండల కేంద్రంలో దర్యాపూర్ మహాలక్ష్మి మందిర ఆవరణలో తాడ్‌గామ, నవీపేట, దర్యాపూర్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు మోస్రా సాయారెడ్డి మాట్లాడుతూ మూడేండ్లకు ఒకసారి గ్రామ దేవతుల పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ దేవతలకు గురువారం ముడుపులు వేసి ఆదివారం పండుగ నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో దర్యాపూర్, నవీపేట, తాడ్‌గామ గ్రామ కమిటీలు సభ్యులు సూరిబాబు, రాజ రెడ్డి, లోకం నర్సయ్య, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం..

మోర్తాడ్/బాల్కొండ, సెప్టెంబర్22: కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సుంకెట బుచ్చన్నను కమ్మర్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, శేఖర్, ప్రదీప్, బుచ్చన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన షేక్ ఇమ్రాన్‌ఖాన్, క్యాతం కిషన్‌గౌడ్‌ను బాల్కొండలో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్22: పట్టణంలోని ప్రెస్ భవన్‌లో బీజేపీ నాయకులు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆపార్టీ నాయకుడు కలిగోట్ గంగాధర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలు ఏమయ్యాయని అని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వమూ బాగుపడలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

నవీపేట,సెప్టెంబర్ 22: మండలంలోని కోస్లీ గ్రామ పంచాయతీ పరిధిలోని అలీసాగర్ లిఫ్టు కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు అందులో పడి మృతి చెందినట్లు ఎస్సై వినయ్ ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రెంజల్ మండలం మౌలాలి తండాకు చెందిన జాదవ్ సంతోష్(38) ఆదివారం అలీసాగర్ లిఫ్టు కాల్వలో చేపలు పట్టాడానికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో కాలువలో పడి మృతిచెందాడు. మృతుడి తండ్రి జాదవ్ వసంత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ఎడపల్లి, సెప్టెంబర్ 22: బాపూనగర్ గ్రామంలో ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వంశీ కృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం.. గ్రామానికి చెందిన ధర్మావత్ అనిత (38) బర్రెలు కాసే విషయంలో ఇంట్లో గొడవ జరిగింది. భర్త శ్రీనివాస్ ఇంట్లో నుంచి బయటికి వెళ్లగానే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి మాలి బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నవీపేటలో మిలాన్ ఉన్ నబి ర్యాలీ

నవీపేట, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలో ఆదివారం మైనార్టీ యువకులు మిలాన్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్సై వినయ్, మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్ పోలీస్ బందు ఏర్పాటు చేశారు. అనంతరం మక్కా మసీదు లో అన్నదానం చేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీ యువకులు

ముందుకు సాగని పాఠాలు

- కందకుర్తిలో ఉపాధ్యాయ ఖాళీలు
- డిప్యూటేషన్‌పై నియమించిన ఎంఈవో
- విధుల్లో చేరని కొందరు ఉపాధ్యాయులు

రెంజల్, సెప్టెంబర్ 22: మండలంలోని కందకుర్తి గ్రామంలో తెలుగు, ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక ప్రణాళిక ప్రకారం సిలబస్ పూర్తి కాలేదు. తమ పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

కందకుర్తిలో తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని స్థానిక నాయకులు ఇటీవల ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు, ఉర్దూ మీడియం జడ్పీ ఉన్నత పాఠశాలకు ఐదుగురు ఉపా